UNIT V

Lesson 27

టిక్కెట్లు దొరకవు

TICKETS WILL NOT BE AVAILABLE

శర్మ :	సుబ్బారావు! గోపీ నేనూ సినిమాకు వెళ్తున్నాం; వస్తావా? రవీ! నువ్వు గూడా రా!	Subbarao! Gopi and I are going to a movie. Will you come with us? Ravi! You also come with us.
సుబ్బా :	ఇవ్వాళ నేను రాను. రవి కూడా రాడు. మేం మార్కెట్టుకు వెళ్ళాలి. మీరు గూడా రాండి. సినిమాకు రేపు పోదాం.	I will not come today. Ravi also will not come. We have to go to market. You also come with us. We will go to the movie tomorrow.
గోపి :	మేం రాము. ఇవ్వాళ ఆదివారం. కొట్లు ఉండవు. ఇప్పుడు సినిమాకు పోదాం. రాండి.	We will not go. Today is Sunday. Shops will not be open. Come, We will go o the movie.

సుబ్బా :	ఇప్పుడు టైము ఆరుంబావు. టిక్కెట్లు దొరకవు.	It's now 6.15. Tickets will not be available.
శర్మ :	పరవాలేదు. దొరుకుతాయి. మీరిద్దరూ బయల్దేరండి.	Don't worry. They will be available. Start, both of you.
సుబ్బా :	సరే కొంచెం సేపు కూర్చోండి. వెళ్దాం.	Okay. Please sit down for sometime. We will go. (Let's go.)
శర్మ :	నేను కూర్చోను. నువ్వు బయల్దేర్తావా బయల్దేరవా?	I will not sit. Will you start or not?
సుబ్బా :	బస్సు అందుతుందా?	Can we get the bus?
శర్మ :	బస్సు అందదు. టైం చాలదు. ఆటోలో వెళ్దాం.	We can't get the bus. There is no time. We will go by auto. (Let's go by auto.)
సుబ్బా :	అరుగో ప్రసాద్, మోహన్ వస్తున్నారు. వాళ్ళు గూడా వస్తారేమో అడుగుదాం.	See there! Prasad and Mohan are coming. we will ask them if they will also come.
శర్మ :	వాళ్ళు రారు. వాళ్ళు ఇప్పుడు సినిమానించే వస్తున్నారు.	They won't come. They are returning from the movie only.
రవి :	నేను సినిమాకు రాను. ఇంటికి వెళ్ళాలి. మా నాన్నగారు తిడ్తారు.	I will not come to the movie. I have to go home. My father will scold me.
శర్మ :	తిట్టటం ఎందుకు! మీ నాన్నగారితో నేను చెప్తాను. నువ్వు రేపు ఉదయం ఒకసారి ఇక్కడికి రా.	Why should he scold you? I will speak to your father. You come here once tomorrow in the morning.

*** ***

శర్మ	:	రా, రవీ! సాయంత్రం నేను ఒక మ్యాజిక్ చేస్తున్నాను. దానికి కొన్ని ఏర్పాట్లు చెయ్యాలి. నువ్వు కొంచెం సహాయం చేస్తావా?	Ravi! Come on! I am going to perform magic this evening. We need to make some arrangements for it. Will you help me a little?
రవి	:	ఆ! ఏం చెయ్యాలి?	Yes. What should I do?
శర్మ	:	నేను ఈ బల్లను అవతలికి నెడ్తాను. నువ్వు పట్టుకో! చాలు!	I will push this table. You hold it. That's enough.
రవి	:	ఇంకా ఏం చెయ్యాలి?	What am I to do further?
శర్మ	:	ఆ గ్లాసు ఇవతల పెట్టు. ఈ కుర్చీ ఇవతలికి జరుపు. ఈ కుండ ఆ రెండు బల్లల మధ్య పెట్టు. ఈ గుడ్డ ఆ కుండ మీద కప్పు. ఆ కుర్చీ ఇటు పక్కకు తిప్పు.	Keep that tumbler this side. Push this chair this side. Put this pot between those two tables. Cover this cloth over that pot. Turn that chair this side.
రవి	:	తిప్పుతున్నాను.	I am turning it.
శర్మ	:	ఆగు, నేను తిప్పుతాను. నువ్వు ఈ అద్దం అవతల పెట్టు.	Wait. I will turn it. You keep this mirror on that side.
రవి	:	పెడ్తున్నాను.	I am keeping it.
శర్మ	:	ఈ దారం తీసుకో. దీన్ని ఆ కర్రకు చుట్టాలి.	Take this thread and wind it to that stick.
రవి	:	ఈ పెద్ద కర్రకేనా?	To this big stick?
శర్మ	:	కాదు. చిన్నకర్రకు చుట్టు; పెద్దకర్రకు తాడు చుట్టాలి.	No. You wind it to the small one. You have to put a rope round the big stick.

రవి	:	అలాగే!	Okay.
శర్మ	:	సాయంత్రం నాకు ఇద్దరు మనుషులతో పని ఉంటుంది. నాకు నువ్వు ఇద్దరు కుర్రాళ్ళను ఏర్పాటు చెయ్యాలి.	In the evening I need two persons for my work. You have to arrange two boys for me.
రవి	:	అలాగే చేస్తాను. కాని ఇద్దరు మనుషులు దొరకటం కష్టం. ఒక మనిషిని తీసుకొస్తాను.	All right, I will do it. But it is not possible to get two persons. I will bring one.
శర్మ	:	సరే! నువ్వు మళ్ళీ సాయంత్రం ఐదు గంటలకు రా! ఆలస్యం చెయ్యకు. ఈ విషయం మీ స్నేహితులకు కూడా చెప్పు.	Okay! You come at 5 o'clock in the evening. Don't delay. Inform also your friends about this programme.

DRILLS

a. Build-up drill.

అడుగుదాం.
మాట్లాడ్తారేమో అడుగుదాం.
నీతో మాట్లాడ్తారేమో అడుగుదాం.
ఆయన నీతో మాట్లాడ్తారేమో అడుగుదాం.

చూద్దాం.
వస్తాడేమో చూద్దాం.
వెంటనే వస్తాడేమో చూద్దాం.
అతను గూడా వెంటనే వస్తాడేమో చూద్దాం.

హలో! ఈజిట్ ఇన్ఫర్మేషన్ డిపార్ట్మెంట్? నేనే కాలేజీలో చదువుతున్నానో చెప్తారా?

Hello! Is it information department? could you please tell me in which college I am studying?



b. Substitution drill.

Model (i) రవి గూడా వస్తాడేమో అడుగుదాం.

పో

రవి గూడా పోతాడేమో అడుగుదాం.

తిను

చూడు

బయల్దేరు

ఉండు

తీసుకురా

Model (ii)

నేను సెలవులలో ఇంటికి పోను.

నువ్వు

నువ్వు సెలవులలో ఇంటికి పోవు.

మేం

మనం

మీరు

వాడు

అతను

సీత

వాళ్ళు

Model (iii)

రవి వెంటనే బయల్దేరడు.

కమల

కమల వెంటనే బయల్దేరదు.

నేను

మేం

నువ్వు

బస్సు

రైళ్ళు

మీరు

వాళ్ళు

Model (iv)

రవీ! ఆ కుర్చీని అక్కడ పెట్టు.
ఇక్కడ
రవీ! ఆ కుర్చీని ఇక్కడ పెట్టు.
అవతల
ఆ పక్కన
ఈ పక్కన

Model (v)

రవి తలుపు తీస్తాడు. (ముయ్యి)
రవి తలుపు మూస్తాడు.
1. శారద ఫాను వేస్తుంది. (తియ్యి)
2. రమా, ఉమా పూలు తీస్తారు. (కొయ్యి)
3. శర్మ ఉత్తరం చూస్తాడు. (రాయి)
4. సరోజ బొమ్మ గీస్తుంది. (చూడు)

Model (vi)

రవి ఆ బల్ల నెడ్తాడు. (జరుపు)
రవి ఆ బల్ల జరుపుతాడు.
1. శర్మ రతిరామ్‌ను కొడ్తాడు. (తిట్టు)
2. సరళ గిరిజను తిడ్తుంది. (నెట్టు)
3. వాళ్ళు తలుపు కొడ్తారు. (నెట్టు)
4. ఆయన దారం అక్కడ పెడ్తారు. (చుట్టు)

c. Response drill.

Model (i)

నువ్వు సినిమాకు వస్తావా?
నేను సినిమాకు రాను.
1. శర్మ ఇవ్వాళ నాటకానికి వస్తాడా?
2. సరళ కాఫీ తాగుతుందా?
3. మీ కుక్క బిస్కెట్లు తింటుందా?
4. మనం సినిమాకు పోతామా?
5. మేం ఇప్పుడు ఈ గదిలో కూర్చుంటామా?
6. మీరు శనివారం రవితో మాట్లాడ్తారా?

Model (ii)

రవి ఆ కుర్చీని ఏం చేస్తాడు? (అటు-తిప్పు)
రవి ఆ కుర్చీని అటు తిప్పుతాడు.
1. శర్మ ఏం చేస్తాడు? (గుడ్డ-కప్పు)
2. గోపి ఏం చేస్తాడు? (పాఠం-చెప్పు)
3. సరళ ఏం చేస్తుంది? (చేతులు-తిప్పు)
4. కమల ఏం చేస్తుంది? (కుక్కను-కొట్టు)
5. మనం ఏం చేస్తాం? (బల్లను-నెట్టు)
6. శర్మ ఏం చేస్తాడు? (నిన్ను-తిట్టు)

EXERCISES

a. Fill up the blanks with the future tense forms of the verbs suggested in the parentheses.

1. శర్మను మనం పది రూపాయలు .... (అడుగు)
2. మీ అమ్మగారు ఎప్పుడు ఇంట్లో ....? (ఉండు)
3. గోపీ! సీత ఎల్లుండి .... (వెళ్ళు)

4. నువ్వు ఆ కుక్కను .... (కొట్టు)
5. కమల ఆ పుస్తకం ఇటు .... (తిప్పు)
6. మాష్టరుగారు పాఠం ...... (చెప్పు)
7. రామారావు! శర్మ ఫోను ..... (వెయ్యి)
8. నేనొక బొమ్మను ...... (గియ్యి)
9. ఆలస్యం అయితే రమను మీరు .....(తిట్టు)
10. శర్మా! రవి రేపు .... (రా)

b. Fill up the blanks with the plural forms of the nouns given in the parentheses.

1. అక్కడ ఇద్దరు .... (కుర్రాడు) ఉన్నారు.
2. నాటకానికి ..... (ఏర్పాటు) చెయ్యి!
3. నాకు పందిమంది .... (మనిషి) కావాలి.
4. ఈ రోజు నువ్వు నాతో ఐదు .... (గంట) గడపాలి.

c. Fill up the blanks with the future negative forms of the verbs suggested in the parentheses.

1. రవి ఇవ్వాళ సినిమాకు ..... (పో)
2. మీరు సాయంత్రం ..... (చదువు)
3. సరళ ఎల్లుండి నాటకం ..... (చూడు)
4. మనం పగలు ..... (నిద్రపో)
5. కుక్కలు మామిడిపళ్ళు ..... (తిను)
6. నువ్వు ఫోను ..... (వెయ్యి)
7. మాష్టరుగారు హిందీలో ..... (మాట్లాడు)
8. నేను చెట్లు ..... (ఎక్కు)

d. Answer the following questions as shown in the model.

Model శర్మ అన్నం తింటాడా? శర్మ అన్నం తినడు.

1. సోమవారం సినిమా టిక్కెట్లు అందుతాయా?
2. మనం రేపు బెంగళూరు వెళ్తామా?
3. వాళ్ళు పూలు కోస్తారా?
4. శర్మ నీతో మాట్లాడ్తాడా?
5. సుబ్బారావు ఈ కుర్చీలో కూర్చుంటాడా?

e. Match the following.

A	B	
1. నేను రవితో	మాట్లాడరు	( )
2. సరళ నాతో	మాట్లాడవు	( )
3. మనం వాళ్ళతో	మాట్లాడదు	( )
4. నువ్వు శర్మతో	మాట్లాడను	( )
5. మీరు గోపితో	మాట్లాడం	( )

f. Conjugate the following verbs for future tense each time with one of the pronouns/nouns given bellow as subjects.

నేను నువ్వు సీత మేం అవి

1. వెళ్ళు
2. తిప్పు
3. చెప్పు
4. కొయ్యి
5. చుట్టు
6. నెట్టు

VOCABULARY

	అందు	be available; be in one's reach
	తిట్టు	scold (v)
	మ్యాజిక్	magic
	ఏర్పాటు	arrangement
	అవతల	that side
	గ్లాసు	tumbler
	ఇవతల	this side
खिसकाओ	జరుపు	move aside (v.t.)
मटका	కుండ	pot
	మధ్య	middle, centre
singular of బట్టలు	గుడ్డ	cloth
ढको	కప్పు	close; cover (v.t.)
मोड़ो	తిప్పు	rotate, turn
	అద్దం	glass, mirror
	దారం	thread (n)
	కర్ర	stick (n)
लपेटो	చుట్టు	wind (v.t.)
	తాడు	rope (n)
	మనుషులు	pl. form of మనిషి
	మనిషి	person; human being
	ఆలస్యం	delay
	గయ్యాళి	quarrelsome (fem.)
	వేషం	role in a drama or cinema
	వెయ్యి	play a role (in a drama or cinema)
	డైలాగు	dialogue
	హలో!	hello!

GRAMMAR NOTES

27.1. In this lesson the future negative is introduced. It is formed in the following pattern.

Future neg. → verbal base + Future neg. suffix −అ *-a* Personal suffix

వెళ్ళు+అ+ను = వెళ్ళను (2.12.2) 'I will not go.'

veḷḷu+a+nu = veḷḷanu

Notice the difference in the formation of the present negative (25.3.) and future negative. The present negative does not show any agreement with the person-gender-number of the subject where as the future negative does. Hence the use of the personal suffix in the future negative. 27.1.1. The personal suffixes used in the negative forms of the existential verb (7.2. and 7.3) are used in the formation of the future negative.

నేను రాను. (రా+అ+ను) 3.13.1 *nēnu rānu. (rā+a+nu)*	'I will not come.'
మేం/మనం తినం. (తిను+అ+ం) 2.12.2 *mēM/manaM tinaM. (tinu+a+M)*	'We will not eat.'
నువ్వు వెళ్ళవు. (వెళ్ళు+అ+వు) 2.12.2 *nuvvu veḷḷavu. (veḷḷu+a+vu)*	'You (inf.sg.) will not go.'
మీరు చదవరు. (చదువు+అ+రు) 2.12.1; 15.5.1 *mīru cadavaru. (caduvu+a+ru)*	'You (pl.&hon.sg.) will not read.'
వాడు/అతను పాడడు. (పాడు+అ+డు) 2.12.2 *vāḍu/atanu pāḍaḍu. (pāḍu+a+ḍu)*	'He will not sing.'
ఆమె/ఆయన/వారు రాయరు. (రాయి+అ+రు) 2.12.2 *āme/āyana/vāru rāyaru. (rāyi+a+ru)*	'She/He (hon.& formal will not write.)'
వాళ్ళు పని చెయ్యరు. (చెయ్యి+అ+రు) 2.12.2 *vāḷḷu pani ceyyaru. (ceyyi+a+ru)*	'They (hum.) will not work.'
ఆమె/అది పోదు. (పో+అ+దు) 3.13.1 *āme/adi pōdu. (pō+a+du)*	'She(eql.& inf.)/It will not go.'

అవి అక్కడ ఉండవు. (ఉండు+అ+వు) 2.12.2	'They (neut.) will not be
avi akkaḍa vuMḍavu.	there.'

27.2. Like the future tense forms the future negative forms also express present indefinite and habitual tenses (see 26.4.).

Present indefinite:

గోపి కష్టపడ్తాడు (కష్టపడు+తా+డు) (26.12)	రాము కష్టపడడు.
gōpi kaṣṭapaḍtāḍu. (kaṣṭapaḍu+tā+ḍu)	*rāmu kaṣṭapaḍaḍu.*
'Gopi works hard.'	'Ramu does not work hard.'
పిల్లులు చెట్లు ఎక్కుతాయి.	కుక్కలు చెట్లు ఎక్కవు.
pillulu ceṭlu ekkutāyi.	*kukkalu ceṭlu ekkavu.*
'Cats climb trees.'	'Dogs do not climb trees.'

27.3. In this lesson two verbal bases కప్పు *kappu* 'cover (v.t.)' and తిప్పు *tippu* 'turn (v.t.)/ rotate' are introduced. These verbal bases do not behave like చెప్పు *ceppu* 'say; utter; tell; teach; narrate' though they end in ప్పు *ppu* when followed by a suffix beginning with త్ *t.* or ద్ *d.* (చెప్పు *ceppu* become చెప్ *cep* or చెబు *cebu* when followed by a suffix beginning with త్ *t* or ద్ *d*) [see 25.4. and 26.3])

చెప్పు *ceppu*		
చెప్తున్నాను/చెబుతున్నాను.	*ceptunnānu/cebutunnānu.*	'I am saying.'
చెప్దాం/చెబుదాం.	*cepdāM/cebudāM.*	'Let us say.'
కప్పు *kappu*		
కప్పుతున్నాను.	*kapputunnānu.*	'I am covering.'
కప్పుదాం.	*kappudāM.*	'Let us cover'
తిప్పు *tippu*		
తిప్పుతున్నాడు.	*tipputunnāḍu*	'He is rotating'
తిప్పుదాం.	*tippudāM.*	'Let us rotate.'

27.4. The verbal bases చెప్పు *ceppu* mean 'tell, narrate, inform, report'. When used with పాఠం *pāṭhaM* 'lesson' it also means 'teach' (see 14.3). When

it is used in the meaning 'narrate, tell or teach', the noun standing for the recipient will take dative case suffix –కు/–కి *-ku/-ki.* (13.2.1)

రమ కమలకు కథ చెప్తోంది. ‘Rama is narrating a story to kamala’
rama kamalaku katha ceptōMdi.

గోపి రవికి ఆ పాఠం చెప్తాడు. ‘Gopi will teach that lesson to Ravi.’
gōpi raviki ā pāṭhaM ceptāḍu.

అతను నీకు పేరు చెప్తాడా? ‘Will he tell you his name?’
atanu nīku pēru ceptāḍā?

But, when చెప్పు *ceppu* is used in the meaning 'inform' or 'report', the noun standing for the 'inform' or 'reported' (ie. recipient of the information) takes either sociative case suffix –తో *-tō* (20.4.) or dative case suffix –కు/–కి *-ku/-ki.*

గోపి నీతో ఈ సంగతి చెప్తాడా? ‘Does Gopi inform this matter to you?’
gōpi nītō ī saMgati ceptāḍā?

గోపి నీకు ఈ సంగతి చెప్తాడా? ‘Does Gopi inform this matter to you?’
gōpi nīku ī saMgati ceptāḍā?

27.5. ఇవతలి *-ivatali* and అవతలి *avatali* are the oblique bases of ఇవతల *ivatala* 'this side' and అవతల *avatala* 'that side' respectively.

27.6. The plural form of మనిషి *maniṣhi* 'human being' is మనుషులు *manuṣulu.*

27.7. Notice the use of the dative case suffix in 'directional' function.

ఈ కుర్చీని ఆ పక్కకు తిప్పు? ‘Turn this chair towards that side.’
ī kurcīni ā pakkaku tippu?

27.8. Recall the *saMdhi* process where the final ఉ *u* of the డు *ḍu* ending bases is dropped when followed by a suffix beginning with త్ *t* or ద్ *d* (26.12). The same applies to రు *ru* and లు *lu* ending bases also.

బయల్దేరు+తున్నావు = బయల్దేరుతున్నావు/బయల్దేర్తున్నావు. 'You are starting.'
bayaldēru+tunnāvu = bayaldērutunnāvu/bayaldērtunnāvu.

రాలు+తున్నాయి = రాలుతున్నాయి/రాల్తున్నాయి.	'They (neut.) are falling.'
rālu+tunnāyi = rālutunnāyi/rāltunnāyi	
బయల్దేరు+తాం = బయల్దేర్తాం	'I will start.'
bayaldēru+tāM = bayaldērtāM	
బయల్దేరు+దాం = బయల్దేర్దాం	'We will start.'
bayaldēru+dāM = bayaldērdāM	
ఆకులు రాల్తాయి (రాలు+తా+యి)	'The leaves will fall.'
ākulu rāltāyi (rālu+tā+yi)	

27.9. The verbal base చెయ్యి *ceyyi* 'do' is added to certain nouns in order to use them as verbs.

పని.	*pani*	'work'	పనిచెయ్యి	*paniceyyi.*	'to work'
ఏర్పాటు	*ērpāṭu*	'arrangement'	ఏర్పాటుచెయ్యి.	*ērpāṭuceyyi.*	'to arrange'
ఆలస్యం	*ālasyaM*	'delay (n)'	ఆలస్యంచెయ్యి.	*ālasyaMceyyi.*	'to delay'

చెయ్యి *ceyyi* 'do' can also be added to certain English words in order to use as verbs.

వేస్టు *vēsṭu* 'waste' వేస్టుచెయ్యి *vēsṭuceyyi* 'to waste' (lesson 26)